ప్రైవేట్ దవాఖానల్లో వైద్యాధికారుల తనిఖీ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డాక్టర్ జనార్దన్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : డివిజన్ కేంద్రంలోని ప్రైవేట్ క్లినిక్‌లతో పాటు మెడికల్ షాపులను గురువారం వైద్యాధికారులు తనిఖీ చేశారు. గత నెలలో క్వాలిఫైడ్ డాక్టర్ల పేరుతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని 'నమస్తే తెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. దీంతో డీఎంహెచ్‌వో రవీందర్ గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్ ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ జనార్దన్ గురువారం సంతోషి క్లినిక్‌తోపాటు శ్రీసాయి మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో బోర్డుపై పేరు ఉన్న క్వాలిఫైడ్ డాక్టర్ అందుబాటులో లేడని, అనుమతి లేకున్నా బెడ్స్ వేశారని, చికిత్సకు, రక్త పరీక్షలకు సంబంధించిన ధరల పట్టిక లేదని ఆయన తెలిపారు. 15 రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అప్పటి వరకు మూసివేయాలని ఆదేశించారు. అలాగే, సాయి మెడికల్ షాపులో అనుమతులు లేకుండా క్లినిక్ నడిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపిస్తామని, 15 రోజుల తర్వాత డీఎంహెచ్‌వో తనిఖీ చేస్తారని జనార్దన్ తెలిపారు.

ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న సెల్ కౌంటర్

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

రక్త పరీక్షలు చేస్తున్న సిబ్బంది

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : నియోజకవర్గంలోని ప్రభుత్వ దవాఖానలో నాలుగు రోజులుగా రక్త పరీక్షలు నిర్వహించే సెల్ కౌంటర్ పని చేయకపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై మంగళవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. వెంటనే సెల్ కౌంటర్‌కు మరమ్మతు చేయించి గురువారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు పలువురు 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బచ్చన్నపేట, అక్టోబర్ 24 : మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కోఆప్షన్ మాజీ సభ్యుడు షబ్బీర్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు బచ్చన్నపేట రైతువేదికలో చెక్కులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా మాజీ సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మండల వ్యాప్తంగా 42 మందికి చెక్కులు అందించనున్నట్లు తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

చిల్పూరు : పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీసీపీ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 24 : బ్యాంకుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో పలు బ్యాంకుల ప్రతినిధులతో పాటు ఏసీపీ పార్థసారథితో కలిసి డీసీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బ్యాంకులు, ఏటీఎంల వద్ద దొంగతనాలను నివారించడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, సైబర్ నేరాళ్ల అదుపు కోసం పోలీసులకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

చిల్పూరు పోలీస్ స్టేషన్ తనిఖీ

చిల్పూరు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీసీపీ రాజమహేంద్ర నాయక్ తనిఖీ చేశారు. సిబ్బంది సామగ్రి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో మూఢ నమ్మకాల నిర్మూలన కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ, జనగామ రూరల్ రఘునాథపల్లి సీఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, చిల్పూర్ ఎస్సై సిరిపురం నవీన్ కుమార్, ఏఎస్సై జయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి'

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఇప్పగూడెంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఇప్పగూడెం సీపీఎం గ్రామ కార్యదర్శిగా కొడపాక యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంద మహేందర్, మ్యాదరబోయిన కరుణాకర్, మోకు కనకారెడ్డి, గట్ల కొండల్‌రెడ్డి, రాపర్తి రాజు, సోమయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **VENGALADASU SURESH** (New Name), previously called **VENGALADAS SURESH** (Old Name) S/o Late **LAKSHMINARAYANA** and R/o H.No. 16-1-558/A, SRR Thota, Kareemabad Road, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

LOSS OF PASSPORT

I, **VAKITI SUDHAKAR** S/o **VAKITI SAMMAIAH**, R/o H.No. 2-4-1421/A/2, Ashoka Colony, Hanumakonda, Hanumakonda Dist. T.G., have lost the Original **PASSPORT** bearing No. **F4150006**, while I am travelling in auto from Kazipet to Hanumakonda. If anyone is found, please inform me at the above address.
NTW-443

CHANGE OF NAME

I, **VETURI SRIDHAR** (New Name), previously called **SREEDHAR V** (Old Name) and R/o H.No. 23-6-253/1, Hunter Road, New Shayampet, Kazipet Mandal, Hanumakonda Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 24 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వివిధ శాఖలకు చెందిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో పూర్తి చేసిన పనుల వివరాలను సంబంధిత ఏజెన్సీ వారం రోజుల్లో ఎంబీ రికార్డ్స్ తయారు చేసి, నవంబర్ 10 లోపు పంపించాలన్నారు. ఎంబీ రికార్డులు ఎంపీడీవోల ద్వారా మాత్రమే రావాలని, పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. జిల్లా స్థాయి పరిశీలన బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. అకాల వర్షం కారణంగా జిల్లాలో దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, పనులను ఆర్‌అండ్‌బీ, పీఆర్ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో మాధురీషా, డీఈవో రాము, ఎంపీడీవోలు, ఎంఈవోలు, పీఆర్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా పశు గణన చేపట్టాలి

జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఫిబ్రవరి 28 వరకు పశు గణన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్స్‌కు ప్రజలు సహకరించి కోరారు. సమాచారం సేకరణ కోసం 45 మంది ఎన్యూమరేటర్స్, 23 మంది సూపర్‌వైజర్లు, జిల్లా నోడల్ అధికారిని కేటాయించినట్లు తెలిపారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్ పాల్గొన్నారు.

గడువులోగా లక్ష్యాలు సాధించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, నర్సరీలు, స్వచ్ఛ భారత్ మిషన్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, మహిళా శక్తి వంటి కార్యక్రమాల్లో నిర్ణీత గడువులోగా నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీలో జిల్లా వంద శాతం ప్రగతి సాధించాలన్నారు. అందులో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించాలని సూచించారు. డీఆర్డీవో వసంత, డిప్యూటీ సీఈవో సరిత, అదనపు డీఆర్డీఏలు శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలే చేయాలి

జిల్లాలోని అన్ని ప్రైవేట్ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన వైద్యారోగ్యశాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ దవాఖానల్లో ఎక్కువగా సీ సెక్షన్ ఆపరేషన్లు చేస్తున్నారన్నారు. వచ్చే నెల లోపు అన్ని దవాఖానల్లో ఆపరేషన్ ప్రసవాల సంఖ్య తగ్గాలన్నారు. ప్రతినెలా 5లోపు ప్రైవేట్ దవాఖానల్లో జరుగుతున్న సీ సెక్షన్ ఆపరేషన్ల సంఖ్య, ఇతర వివరాలను వైద్యారోగ్యశాఖ ఫార్మాట్ ప్రకారం సమర్పించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దవాఖానపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్ గౌడ్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినేషన్ ప్రోగ్రాం అధికారి స్వర్ణ కుమారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, ప్రైవేట్ డాక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా 'ఫ్లాగ్ డే'

జనగామ చౌరస్తా, అక్టోబర్ 24 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జనగామలోని అంబేద్కర్ చౌరస్తా కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద గురువారం 'ఫ్లాగ్ డే'ను ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో పాటలు పాడారు. ముఖ్య అతిథిగా ఏసీపీ పార్థసారథి హాజరై మాట్లాడుతూ అమరుడైన ప్రతి పోలీసు ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి, ఎస్సై శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

జనగామలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 8 గంటలకు వెస్ట్‌జోన్ పోలీసుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి తెలిపారు. రక్తదాతలు, రెడ్‌క్రాస్ సభ్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

పాము కాటుతో మహిళ మృతి

నర్మెట, అక్టోబర్ 24 : పాము కాటుతో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని అమ్మాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గుండెల్లి కేతవ్వ(60) భర్త కొమురెల్లితో కలిసి తమ వ్యవసాయ భూమిలో పత్తి ఏరడానికి వెళ్లింది. ఈ క్రమంలోఆమెను పాము కాటు వేయడంతో భర్తకు చెప్పి స్పృహ తప్పి పడిపోయింది. దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందింది. కాగా, ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని నర్మెట పోలీసులు తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

బచ్చన్నపేట, అక్టోబర్ 24 : మండలంలోని కొడవటూరులో గురువారం పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం గుడ్లు, పౌష్టికాహారం అందించాలన్నారు. వంట గదిలో శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు బాల్నె శ్రీనివాస్, అంజయ్య, రమేశ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీకాంత్ గౌడ్

బాధితులకు ఆర్థిక సాయం

దేవరుప్పుల, అక్టోబర్ 24 : పెదమడూరుకు చెందిన దూడల సోమయ్య(28) ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గురువారం పరామర్శించి, రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండారు రాములు, మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి, మాజీ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, నాయకులు నారెడ్డి సంజీవరెడ్డి, వ్యామల సుధాకర్‌రెడ్డి, కారుపోతుల సత్తయ్య, సోమయ్య, పోచంపల్లి కొండయ్య, గనుపాక శ్రీను, బబ్బూరి శ్రీను, యాత్ నాయకులు చంద్రగిరి సంపత్, దండెబోయిన కుమార్, మానుపాటి ఉపేందర్ పాల్గొన్నారు.

బియ్యం అందిస్తున్న రాజనారాయణ

మృతుడి కుటుంబానికి చేయూత

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : డివిజన్ కేంద్రంలోని మూడో వార్డుకు చెందిన పాలకొండ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారాయణ గురువారం పరామర్శించారు. బాధితులకు 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో గట్టు వినయ్, గట్టు చిరంజీవి, ఇల్లందుల రాజు, వార్డు మాజీ సభ్యుడు కొలిపాక వేణు, సతీశ్, కేశోజు రాజు, పొన్న రవీందర్, శ్రీధర్, హెడన్ రాజు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యం

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : దేవాదుల ప్రాజెక్టు ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఈఎన్‌సీ నాగేందర్‌రావుతో కలిసి నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుంచి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న మెయిన్ కెనాల్, డిస్టిబ్యూటరీస్‌లో పూడికను వెంటనే తొలగించాలన్నారు. మెయిన్ కెనాల్‌కు పడిన గండిని వెంటనే పూడ్చి వేయాలన్నారు. అలాగే, అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, డిస్టిబ్యూటరీస్‌లలో పూడిక తొలగించడంతో పాటు డిస్టిబ్యూటరీస్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద పూర్తి ఆయకట్టుకు నీరు అందించడానికి ఓటీలు తూముల స్ట్రక్చర్ మరమ్మతు చేపట్టాలన్నారు. పాము నూరు వద్ద బంజారా మాటు నిర్మాణానికి పంపించిన ప్రతిపాదనలకు వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు. జఫర్‌గఢ్ మండలంలోని దమ్సా చెరువుకు ఫీడర్ ఛానల్ తవ్వకాన్ని వెంటనే చేపట్టాలని, దానికి కావాల్సిన వర్క్ ఎస్టిమేషన్‌ను ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ధర్మసాగర్ రిజర్వాయర్ కింద నక్కల తూముకు రిపేర్ చేయడంతో పాటు పూడుకుపోయిన డిస్టిబ్యూటరీస్‌లను పునరుద్ధరించాలన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ 4ఎల్ డిస్టిబ్యూటర్‌కి రెగ్యులేటర్ అమర్చవలసిన అవసరం ఉందని, 3 నెలల్లో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలన్నారు. బొమ్మకూరు లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై ఖిలాషాపూర్ దగ్గర ఓటీ నిర్మాణం చేపడితే, ఆ పైన ఉన్న గ్రామాలకు నీరు అందించవచ్చన్నారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన ఈఎన్‌సీ నాగేందర్‌రావు వెంటనే అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటికి అవసరమైన పరిపాలనా అనుమతులు పొందాలని అధికారులను ఆదేశించినట్లు కడియం శ్రీహరి తెలిపారు. సమావేశంలో సీఈ, ఎస్ఈలు, ఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వెంటనే వేగం పెంచాలి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

గీత కార్మికులకు సెఫ్టీ మోకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పాలకుర్తి, అక్టోబర్ 24: పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఐటీడీఏ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాలు, సబ్ సెంటర్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. తండాలకు లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు యాసంగిలో సాగు నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. 4ఎల్ కెనాల్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించాలన్నారు. అనంతరం గీత కార్మికులకు ప్రభుత్వం అందజేసిన సెఫ్టీ మోకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, ఐబీ ఈఈ రమేశ్‌బాబు, ప్రవీణ్, డీఈ శ్రీకాంత్ శర్మ, సునీల్, పూర్ణచందర్, పీఆర్ డీఈ ఎఫ్ఎల్ చారి, ఏఈ మహేశ్, తహసీల్దార్లు శ్రీనివాస్, హూస్సెన్, ఎక్సైజ్ సీఐ బీ సంతోష్‌రెడ్డి, ఎస్సై పద్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరాం, దారవత్ సురేశ్‌నాయక్, గౌడ సంఘం నాయకులు గూడ రవి, మోలుగూరి యాకయ్య, మాదాస్ హరీశ్, బాలగాని యాకయ్య, వార్డెన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కాగా, నియోజకవర్గ కేంద్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అందజేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

దేవరుప్పుల : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన అనంతరం మన్‌పహాడ్, దేవునిగుట్ట తండా, తూర్పుతండాలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేయనున్నట్లు వివరించారు.

చదువుతో పాటు నైపుణ్యం పెంచుకోవాలి

జనగామ రూరల్, అక్టోబర్ 24 : విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యం పెంచుకోవాలని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి సూచించారు. గురువారం యశ్వంతాపూర్ గ్రామంలోని కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కెరీర్ ఓరియేంటేషన్, ఉద్యోగ నైపుణ్య సదస్సు నిర్వహించారు. సదస్సులో విద్యార్థులకు ట్రైనర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

పశువుకు టీకా వేస్తున్న వైద్యాధికారి

రఘునాథపల్లి అక్టోబర్ 24 : పశువులకు సోకే వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని పశు సంవర్ధశాఖ అధికారి రాధా కిషన్ అన్నారు. మండలంలోని కోమాల్లలోని పశు వైద్యశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దవాఖానకు వచ్చే పశువుల సంఖ్య, వాటికి అందిస్తున్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోవర్ధనగిరిలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో పాల్గొని పశువులకు స్వయంగా టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సయ్య, కోమాల్ల పశు వైద్యాధికారి ఎస్‌కే ఆసీఫా, కంపౌండర్ శేషమ్మ, సిబ్బంది శివ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 24 : రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆకుల శ్రీనివాస్, ములకల లక్ష్మయ్య, మల్లేశం, రాములు, శ్రీహరి, సిద్ధిరాములు, శ్రీనివాస్, రాఘవులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

జనగామ రూరల్, అక్టోబర్24 : రైతులు పండించిన ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. మండలంలోని శామీర్‌పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గానిపాక మహేందర్, డైరెక్టర్లు నర్సింగరావు, కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో..

బచ్చన్నపేట : మండలంలోని నారాయణపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి, సీసీ తిరుమల, వీవో అధ్యక్షురాలు జంగిటి కమలతో కలిసి పంచాయతీ కార్యదర్శి దేవీప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఇండ్ల లక్ష్మి, దేవేంద్ర, మాసపేట కనకలక్ష్మి, వీవోఏ కొండం లావణ్య, ప్రేమలత పాల్గొన్నారు.

ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరుతున్న నల్లపు అశోక్

సొంత గూటికి చేరిన మాజీ ఎంపీటీసీ

మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

పాలకుర్తి, అక్టోబర్ 24 : వావిలాల మాజీ ఎంపీటీసీ నల్లపు మౌనికా అశోక్ కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. గురువార